www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

మంగళవారం 11, ఆగస్టు, 2026 8 పేజీలు

## పాములూరు చత్తీస్గఢ్ రహదారికి మారుమూల గ్రామాలలో కొత్త వెలుగు-డీజీపీ సివి ఆనంద్



4లో

# ఒకప్పుడు రక్తపు మడుగులు ఇప్పుడు అభివృద్ధివైపు అడుగులు

“భయం” నీడను దాటి....
అభివృద్ధి బాట వేసిన “ఖాకీ “

- మావోల అడ్డాలో అభివృద్ధి ఎజెండా
- కర్రెగుట్టలకు కొత్త వెలుగులు
- ఐదు దశాబ్దాల తర్వాత అరుదైన ఘటన
- మావోల ఇలాకాలో సరి కొత్త “అధ్యాయం “
- కర్రెగుట్టపై “శాంతి పతాకం “
- నాడు భయం భయం...నేడు సంక్షేమం వైపు పయనం
- ఖాకీల కనుసనల్లోకి కర్రెగుట్టలు
- “కగార్ “ అనంతరం కీలక పరిణామాలు
- నాడు అడిగేయాలంటే భయపడే దుస్థితి
- నేడు డిజిపి సైతం పర్యటించే పరిస్థితి





ఒకప్పుడు మావోయిస్టులకు కీలక స్థావరమైన ప్రాంతం నేడు ఖాకీల వశమైంది . ఐదు దశాబ్దాలకు పైగా మావోయిస్టులకు కంచుకోటగా నిలిచిన కర్రెగుట్టల ప్రాంతం “కగార్” ఆపరేషన్ నేపథ్యంలో మావోలను కకావికలం చేసింది. అడవులు కొండలను క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకున్న మావోయిస్టులు ఏళ్ల తరబడి ఆ ప్రాంతాన్ని తమ అడ్డాగా చేసుకొని చేస్తున్న కార్యకలాపాలకు “కగార్ “ కళ్లెం వేసింది. తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్ మావోయిస్టు శకానికి దాదాపు ముగింపు నే పలికింది.. కర్రెగుట్టలపై భద్రతా బలగాలు ఆధిపత్యాన్ని సాధించాయి.. మావోయిస్టుల ఉనికి లేని తెలంగాణను ప్రకటించాయి.. ఈ నేపథ్యంలోనే కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి బాటలు వేసేందుకు కంకణం కట్టుకుంది. పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వివిధ శాఖల సమిష్టి కార్యాచరణతో ముందుకు వెళ్లే ప్రయత్నంలో భాగంగా పోలీస్ శాఖ “పెద్దన్న పాత్ర” పోషిస్తుంది

- నివాస్ బట్టు



నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

5లో

## నాణ్యతా ప్రమాణాలకగుణంగా కలెక్టరేట్ నిర్మాణం

## పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి పాలన సాగిస్తే ప్రజాస్వామ్యం సహించదు



7లో



# ఒకప్పుడు రక్తపు మడుగులు ఇప్పుడు అభివృద్ధివైపు అడుగులు

మొదటి పేజీ తరువాయి

ఒకప్పుడు భద్రతా బలగాలకు సైతం భయమేంటో చూపించిన "కర్రెగుట్టలు" ప్రస్తుతం ఖాకీల కనుసనల్లోకి వచ్చేసింది.. గతంలో ఆ ప్రాంతంలో అడుగు పెట్టాలంటే ఆచితూచి అడుగేసే పరిస్థితులను



ఎదుర్కొన్న పోలీస్ శాఖ ఇప్పుడు వాటిని అధిగమించి అదే ప్రాంతాన్ని తన గుప్పిట్లో పెట్టుకుంది. కగార్ ఆపరేషన్ అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ఛత్తీస్గడ్ ప్రాంతాల్లో మావోయిస్టులు దాదాపు తుడిచిపెట్టుకుపోయారనే వాస్తవిక పరిస్థితులను నేడు కర్రెగుట్ట ప్రాంతాన్ని చూస్తే అర్థమవుతుంది. ఒకప్పుడు తుపాకీ చప్పుళ్ళు ఎంకౌంటర్లు రక్తంతో తడిచిన అడవులు నేడు ప్రశాంత వాతావరణనికి ప్రతీకగా మారిపోయాయి. మావోలు పోలీసుల బూట్లచప్పులతో మారు మ్రోగిన అడవులు ప్రస్తుతం అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. కగార్ ఆపరేషన్ అనంతరం జరిగిన పరిణామాలు అనేక మార్పులకు శ్రీకారం చుట్టాయి. 50 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం భద్రతా బలగాలు వశపరచుకున్న కర్రెగుట్ట ప్రాంతాన్ని భవిష్యత్తులో అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రణాళిక రచించింది. భయానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన ఆ ప్రాంతంలో ఆహ్లాదాన్ని పంచే దిశగా పోలీస్ శాఖ అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే తొలి ప్రయత్నం గా రహదారుల నిర్మాణం పై దృష్టి పెట్టింది. భవిష్యత్తులో వివిధ శాఖల సహకారంతో సమన్వయంతో కర్రెగుట్ట ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఒక ప్రణాళిక బద్ధమైన ప్రయత్నం సాగుతుంది. ఈ సువర్ణ అధ్యాయాన్ని రచించే క్రమంలో పోలీస్ శాఖ " పెద్దన్న పాత్ర" పోషించనుంది. ఇప్పటివరకు హింసతో ప్రేరేపితమైన ఆ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పే దిశగా పోలీస్ శాఖ వేస్తున్న అడుగులు నిజంగా అభినందనీయం. సాక్షాత్తు రాష్ట్ర డిజిపి నేతృత్వంలోనే కర్రెగుటలో శాశ్వత అభివృద్ధి కోసం వివిధ శాఖలను కలుపుకొని చట్టబద్ధమైన ప్రణాళికలతో యుద్ధ ప్రాతిపధికన సంక్షేమ చర్యలు తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రహదారులు భద్రతా ఏర్పాట్లు ప్రభుత్వ సేవలు అటవీ ప్రాంత ప్రజలకు అందుబాటులో వచ్చే దిశగా జరుగుతున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం కర్రెగుట్టల కేంద్రంగా సాగుతున్న ఈతతంగమంతా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండే అనేక ఆదివాసి గ్రామాలకు అనువైన సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు పడాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## మావోల డెన్ లో "పోలీస్ బాస్ "

మావోయిస్టుల డెన్ గా ప్రాచుర్యం పొందిన కర్రెగుట్ట అటవీ ప్రాంతాన్ని సోమవారం హలో డిజిపి సివి ఆనంద్ సందర్శించి అక్కడ అభివృద్ధి పనులను పరిశీలించారు.



మావోయిస్టులు లేని తెలంగాణ గా ప్రకటన అనంతరం డిజిపిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి కర్రెగుట్ట ను సందర్శించిన ఆయన ప్రశాంతతకు ప్రతీకగా పావురాన్ని ఎగరవేశారు. అనంతరం శాంతి పతాకాన్ని ఎగరవేసి మావుల ఇలా కాను ఖాకీ లు కైసం చేసుకున్నట్లు సంకేతాన్ని ఇచ్చారు. ఈ ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కగార్ ఆపరేషన్ నేపథ్యంలో జరిగిన పరిణామాల అనంతరం మావోయిస్టులు క్రమక్రమంగా బలహీనపడ్డారన్నారు ఎన్ కౌంటర్లలో కొందరు చనిపోతే ప్రభుత్వం తీసుకున్న పునరావస విధానానికి ఆకర్షితులైన అనేకమంది మావోయిలు జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. ఈ క్రమంలో దశాబ్దాల కాలంగా ఉద్యమ బాటలో ఉన్న ఎంతోమంది కీలకమైన నేతలు పెద్ద ఎత్తున లొంగిపోయారని స్పష్టం చేశారు. లొంగిపోయిన మావోయిస్టులు సాధారణ జీవితం గడిపే దిశగా అడుగులు వేయాలని అందుకోసం ప్రభుత్వం సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఆయన వివరించారు సరెండర్ ఆయన కేడర్ తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని వారు సాగించి కొత్త జీవితానికి ప్రభుత్వం పరంగా ఎలాంటి సహకారం అందాలో అన్ని అందించేలా చర్యలు ఉంటాయన్నారు. ఇంకా లొంగిపోకుండా అక్కడ ఒకరు అక్కడ ఒకరు ఉన్న మావోలు తక్షణమే జనజీవన స్రవంతిలోకి వస్తే వారికి సైతం పునరావాస సౌకర్యాలు కల్పిస్తామన్నారు.



భద్రాద్రి న్యూస్

మంగళవారం 11, ఆగస్టు, 2026

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరోసా




**చంద్రుగొండ ,ఆగస్టు 10( భద్రాద్రి న్యూస్):–**
క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఐలూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు బోరో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు రైతులు, కూలీలు ,కార్మికులు ర్యాలీ నిర్వహించారు. రాస్తారోకో చేపట్టారు. పోలీసుల రాకతో ఆందోళన విరమించారు .ఈ సందర్భంగా జరిగిన సభలో రామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల వేయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధర ను తగ్గించడం వల్ల గిట్టుబాటు ధర రావటం లేదని కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది అని అన్నారు.రుణ విమోచన చట్టం చేయాలని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, పంట రుణాల సౌకర్యం పకృతి వైపరీత్యాల నష్టపరిహారం బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . కార్మికులు సమ్మె చేసే హక్కును కాలరాశి ,ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసే, సంఘాన్ని పెట్టుకునే అవకాశం తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడలను ఏర్పాటు చేసి అమలు చేయడానికి 2026 మే 8,9 తేదీల్లో రూల్స్ ఏర్పాటు చేసింది.ఈ నిరంకుశమైన లేబర్ కోడులను రద్దు చేయాలని ఆరుసార్లు సమ్మెలు, అనేకసార్లు ఉద్యమ పోరాటాలు నిర్వహించిన బరితెగించి కార్పొరేట్ కంపెనీల కాపాడానికే ఉదారవాద ఆర్థిక విధానాల అమలకు పాల్పడుతుందన్నారు.దేశ సంపదను పెంచడానికి రెండు ప్రధాన ఉత్పత్తి రంగాల్లో ఆరుగాలం శ్రమిస్తున్న రైతుల ,కార్మికుల ,వ్యవసాయ కార్మికుల కాపాడుకోవడానికి పంటల మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు.

## విజయవంతంగా “జైలు బరో” సిపిఎం నాయకులు అరెస్ట్



**మధిర , ఆగస్టు 10 (భద్రాద్రిన్యూస్ ):–**
మధిర పట్టణంలో సోమవారం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు , నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మరియు ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది. మొదట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదుట సమావేశం నిర్వహించి పెద్ద సంఖ్యలో హమాలి వర్కర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్ మరియు వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ఇంకా ఇతర స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొని తమ డిమాండ్లు సాధన కోసం నినాదాలు చేశారు అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద బ్రిడ్జి నుండి రాకపోకలను రాస్తారోకో నిర్వహించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలను చేస్తూ సాధారణ ప్రజలను మరింత పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలుదేశవ్యాప్తంగా ప్రజాసంఘాలు ఇచ్చినపిలుపులోభాగంగా పెద్దఎత్తునఆందోళననిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రానున్నరానున్న కాలంలో ప్రజలసమస్యల పరిష్కారంకోసం మరిన్ని రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద సైదులు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ పడకంటి మురళి రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు

# హక్కుల కోసం రోడ్డెక్కిన కార్మిక, కర్షక జనం..

### మండల కేంద్రంలో జైల్ భరో భారీ ర్యాలీ

**భద్రాద్రి న్యూస్ వెంకటాపురం**







కార్మిక కర్షక హక్కులను పరిరక్షణకే సోమవారం నాడు సిఐటియు,ూ×ూఔఖ, ూ×ఖూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నాడు భారీ ర్యాలీ నిర్వహించారు మార్కెట్ యార్డ్ నుండి సినిమా హాల్ మీదుగా అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ మీదుగా ఎన్టీఆర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు మూడు కిలోమీటర్లు పైగా జరిగిన ర్యాలీలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిద్దం... హక్కులను పరిరక్షించుకుందాం కార్మికుల కోసం దేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదాం.. అంటూ కార్యకర్తల నినాదాలతో మండల కేంద్రం మారుమోగింది ఎన్టీఆర్ సెంటర్లో జరిగిన ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గ్యానం వాసు మాట్లాడుతూ కార్మికులును హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, వీబీజీ రాంజీ బిల్లును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, స్కీమ్ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలు రాస్తే సహించే ప్రసక్తే లేదని హక్కులు కల్పించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు రైతులకు గిట్టుబాటు ధర అన్ని పంటలు కల్పించాలని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు 2025 వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం జిల్లా నాయకులు కుమ్మరి శీను, కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారాయణ వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు దేవి సుహాసిని నిర్మల బ్రహ్మం జే సీను రంజిత్ రాంప్రసాద్ సుధాకర్ రాజు మంగ వేణి మల్లక్క సుహాసిని ఎన్వి వెంకటరమణ సదలు పి రత్నకుమారి శశింతల సత్యవతి పి శ్రీను కే వెంకట నర్సయ్య, కురుసం మల్లయ్య, పి కృష్ణ సోలం రంగయ్య, కోట నాగేశ్వరరావు కాపుల వెంకటేశ్వర్లు బి సాంబి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పాముునూరు చత్తీస్గడ్ రహదారికి మారుమూల గ్రామాలలో కొత్త వెలుగు-డీజీపీ సివి ఆనంద్

### వెంకటాపురం సిఐ ముత్యం రమేష్, ఎస్సై తిరుపతి రావులను అభినందించిన డిజిపి కర్రెగుట్టలలో శాంతి నడుస్తుంది 60 ఏళ్ల భయం పోయింది

**భద్రాద్రి న్యూస్, ఆగస్టు 10**



వెంకటాపురం – నూగూరు: సుమారు 60 సంవత్సరాలుగా మావోయిస్టుల ప్రాబల్యంతో భయపడి బతికిన కర్రెగుట్టల ప్రాంతంలో ఇప్పుడు శాంతి నెలకొందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ గారు ప్రకటించారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సోమవారం ఆయన ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాముునూరు జ౯ాఖీ బేస్ క్యాంపును సందర్శించారు. పోలీసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాముునూరు గ్రామస్తులతో ముచ్చటించి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు.

### మారుమూల గ్రామాలకు లైఫ్ లైన్

కర్రెగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన పాముునూరు, చెరిమెల, దోలి, తడపాల మీదుగా ఛత్తీస్‌గఢ్ వరకు 30 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ రహదారితో మారుమూల గ్రామాలకు రాకపోకలు సులభం అవడంతో పాటు అభివృద్ధికి కొత్త బాటలు పడతాయని అధికారులకు సూచించారు.

### మావోయిస్టుల కంచుకోట ఖాళీ

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, “మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పూర్తిస్థాయిలో అడుగులు వేస్తున్నాం. వారి కంచుకోటలను ఖాళీ చేయించాం. కొందరు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా, ప్రభుత్వ పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ఆర్థిక సాయం కూడా అందిస్తున్నాం” అని తెలిపారు.

### పర్యాటకంగా అభివృద్ధి

“60 ఏళ్ల భయం పోయింది. ఇప్పుడు కర్రెగుట్టల్లో శాంతి నడుస్తుంది. త్వరలోనే ఈ ప్రాంతాన్ని ప్రజా రవాణాకు అనుకూలంగా తీర్చిద్దడంతో పాటు అందమైన ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తాం” అని డీజీపీ భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా కర్రెగుట్టల్లో పోలీస్ జెండాను ఎగురవేసి, శాంతికి ప్రతీకగా పావురాలను ఆకాశంలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, ములుగు జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్ సహదేవరావు, అటవీ శాఖ అధికారులు జ౯ాఖీ జవాన్లు పాల్గొన్నారు.

# అధికారులతో ఇబ్బందుల్లేవు..







**పాత్రికేయులే అడ్డుగా ఉన్నారట..!**

**సెలవు దినాలే టార్గెట్‌గా మట్టి మాఫియా దందా**

**పాల్వంచలో మట్టి మాఫియా దర్జా దందా.. అధికారుల నిఘా ఎక్కడ?**

**కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు 9 (భద్రాద్రి న్యూస్ ):**

మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధి నర్సంపేట గుట్టల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జేసీబీలతో గుట్టలను తవ్వుతూ, పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పగలు--రాత్రి తేడా లేకుండా మట్టి లోడ్లు తరలుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. “అధికారులతో ఏ ఇబ్బందులు లేవు.. పాత్రికేయులే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు” అంటూ మట్టి మాఫియాకు చెందిన కొందరు ధీమాగా వ్యాఖ్యానిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయా? నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తున్నారా? అన్నదానిపై అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సహజ వనరులను కొల్లగొడుతున్న మట్టి మాఫియాపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

సెలవు రోజులను అడ్డాగా చేసుకుని మట్టి మాఫియా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు నిఘా పెంచి, అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ అధికారుల సమావేశం

**శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా అధికారుల సమన్వయ సమావేశం**



**మధిర ఆర్సీ (భద్రాద్రి న్యూస్):-**

ఖమ్మం జిల్లా సి. పి సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం మధిర పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాల అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా పోలీసు అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీసు అధికారులు పాల్గొని, ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎదురవుతున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, దొంగతనాలు, జూదం మరియు అక్రమ గేమింగ్ కార్యకలాపాలు, నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర నేరాలకు సంబంధించిన కేసులు తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని నిర్ణయించారు.సరిహద్దు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడే వ్యక్తులు, గతంలో నేరాలకు సంబంధించిన వ్యక్తులు, దొంగతనాలకు పాల్పడే నేరస్తులు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకుంటూ, సమన్వయంతో నిఘా మరియు తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు నిరంతరం పరస్పర సమాచార మార్పిడి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో వైరా ఏ సి పి సారంగపాణి మైలవరం ఏ సి పి రామచంద్ర రావు, మధిర రూరల్ సీఐ డి.మధు, తిరువూరు సీఐ కే.గిరి బాబు, మధిర టౌన్ ఇన్‌స్పెక్టర్ దోమల రమేష్, వైరా సీఐ వైవీ ప్రసాద్, వైరా సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు మరియు మైలవరం సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలకగుణంగా కలెక్టరేట్ నిర్మాణం

**భద్రాద్రి న్యూస్ ములుగు**

నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, పైలాన్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు.

సోమవారం మంత్రి అనసూయ సీతక్క నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఘట్టమ్మ వద్ద నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా పైలాన్ నిర్మాణ పురోగతిని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పార్కింగ్, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు సందర్శకులకు అవసరమైన అన్ని



సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి,సంపత్ రావు గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో పశువుల అక్రమ రవాణా భగ్నం.. నలుగురు అరెస్ట్, రెండు మినీ వ్యాన్లు సీజ్!

**ఎటువంటి అనుమతులు లేకుండా హైదరాబాద్ కబేలాలకు తరలింపు**

**తనిఖీల్లో వాహనాలను పట్టుకున్న అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి**

**స్వాధీనం చేసుకున్న ఆరు పశువులు పాల్వంచ గోశాలకు తరలింపు**

**అన్నపురెడ్డిపల్లి ,(భద్రాద్రి న్యూస్) ఆగస్టు :10**

అన్నపురెడ్డిపల్లి ,ములకలపల్లి మండలాల పరిధిలో జరుగుతున్న పశువుల అక్రమ రవాణా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా హైదరాబాద్‌లోని కబేలాల నిర్వాహకులకు విక్రయించేందుకు తరలిస్తున్న ఆరు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

**పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం:**

అన్నపురెడ్డిపల్లి , ములకలపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసిన ముఠా సభ్యులు, వాటిని సూర్యాపేటలోని పశువుల సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేలాల నిర్వాహకులకు విక్రయించేందుకు ప్లాన్ చేశారు.






ఈ క్రమంలోనే 10 వ తేదీన ఉదయం ఎటువంటి అనుమతులు లేకుండా రెండు మినీ వ్యాన్లలో ఆరు పశువులను అక్రమంగా తరలిస్తుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు అన్నపురెడ్డిపల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు. వాహనాల తనిఖీలు చేపట్టి, పశువులను తరలిస్తున్న రెండు మినీ వ్యాన్లను సీజ్ చేశారు.

ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆరు పశువులను క్షేమంగా పాల్వంచలోని గోశాలకు

భద్రాద్రి న్యూస్
మంగళవారం 11, ఆగస్టు, 2026

# కుంటుపడిన గూడెం అభివృద్ధిని గాడిలో పెట్టింది సిపిఐనే

**క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకొం**

**ఇండ్లు, ఇండ్ల స్థలాల క్రమబద్దీకరణ సాధించేవరకు విశ్రమించం**

**అర్హులైన ప్రతి పేదకూ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించాలి**

**కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిసంచాలి**

**పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం**

**కేంద్రం తీరు మార్చుకొని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**కొత్తగూడెం పట్టణంలో ఆటా..పాటలతో సాగిన ప్రజాచైతన్య యాత్ర**





**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 10( భద్రాద్రిన్యూస్ ):-**
కుంటుపడిన కొత్తగూడెం ప్రాంత అభివృద్ధిని గాడిలో పెట్టింది ఒక్క సిపిఐ మాత్రమేనని, నియోజకవర్గ అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషికి ప్రభుత్వం సహరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి కార్మికప్రాంతాల్లో కొనసాగింది. ఆటా-పాటలతో అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ యాత్రలో భాగంగా రైల్వే స్టేషన్ సెంటర్, ఎంజి రోడ్డు, సూర్య పాలస్ రోడ్, సింగరేణి హెడ్డాఫీస్, ఎసిబి నగర్, రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప సెంటర్లలో జరిగిన సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రసంగించారు. ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్దీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకునేది లేదని, పట్టాల జారీ ప్రక్రియ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దశాబ్దాలుగా నివాసముంటున్న రామవరం, సింగరేణి ప్రాంత ప్రజలకు తక్షణమే పొజేషన్ సర్టిఫికెట్లు జారీ యాజమాన్యపు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదకూ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో సాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులతో సింగరేణి ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంస్థపై పరోక్షంగా అడ్డరపడిన కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లను యాజమాన్యం కూల్చివేసి నిర్వాసితులను చేసే కుట్రలు చేస్తోందని, ఈ విధానం మార్చుచుకోవాలని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, జెన్జి ఉద్యమం ద్వారానైనా కేంద్రం వుద్ది తెచ్చుకోవాలని, తీరు మార్చుకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, సామాన్యులపై భారాలు మోపుతున్న పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని, రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, ఎస్ కే ఫహీం, ప్రజాసంఘాల నాయకులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, ప్రజాప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, సుధాకర్, మునిగడప పద్మ, శంకర్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, యూసుఫ్, గట్టయ్య, ఖయూమ్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల క్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం - ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**రైతన్నల సంక్షేమం కోసం నాగార్జునసాగర్ లో మహా వరుణ యాగం**

**మహా వరుణ్యాగంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్**



**వైరా, ఆగస్టు 10,( భద్రాద్రి న్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, వైరా నియోజకవర్గంలో ప్రతి ప్రాజెక్టు, చెరువు, కుంట నుండి రైతులకు సాగునీరు పుష్కలంగా అందించాలని పంటలు సమృద్ధిగా పండాలని, రైతన్నల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లి విరియాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న వరుణ మహా యాగం సందర్భంగా సోమవారం వరుణ దేవుడిని ప్రార్థిస్తున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతన్న సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రకృతి కరుణించి తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి ప్రాజెక్టు, చెరువు, కుంట నిండాలని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంది, చేపట్టింది, రైతన్నలు ఆనందంగా ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతన్నలు సుభిక్షంగా ఉండాలి అని, రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

## ఉవ్వెత్తున జైల్ భరో స్తంభించిన ట్రాఫిక్

**రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో**

**-- కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టా లను వెంటనే రద్దు చేయాలి**

**-- క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమిస్తాం**

**కార్మిక సంఘాల నాయకులు**

**-- వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ**

**-- సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శీను నాయక్**



**కామేపల్లి,ఆగస్టు10 (భద్రాద్రి న్యూస్):-**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక 4 లేబర్ కోడ్ చట్టా లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో కామేపల్లిలో చేపట్టిన 'జైల్ భరో', రాస్తారోకో కార్యక్రమాలు విజయవంతం చేస్తూ.తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించిన.ఈ నిరసన ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు,రైతులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది.

ఈ సందర్భంగా రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ శీను నాయక్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల హక్కులను కాపాడేందుకు దశాబ్దాలుగా ఉన్న 29 చట్టాలను మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిందని మండిపడ్డారు.వాటి స్థానంలో బడా కంపెనీల ఆదాని అంబానీ యజమానులకు కొమ్ముకాసే 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి, కార్మికులను, కర్షకులను, రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ కార్పొరేట్ శక్తులకు సహకారం చేస్తోందని విమర్శించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల ప్రెసిడెంట్, సెక్రటరీలు కొర్ర లీల, హట్కర్ బుజ్జి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పాపారాణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య,రైతు సంఘం నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,బిల్డింగ్ వర్కర్స్ మండల నాయకులు కొత్తపల్లి ఉపేందర్,భూక్య రమణ,రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ కార్మిక సంఘ నాయకులు కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాల విద్యార్థులు అంగన్వాడి టీచర్లు ఆయలు ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు. హమాలి వర్కర్స్ లు ఆటో డ్రైవర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక కోడ్స్ రద్దు చేయాలని జైలు బరో ఆందోళనలి

**గుమ్మాడిదొడ్డి జాతీయ రహదారిపై సీఐటీయూ రాస్తారోకో**



**వాజేడు ఆగస్టు 10(భద్రాద్రి న్యూస్):**
కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వాజేడు మండలం గుమ్మాడిదొడ్డి వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అఖిల భారత పిలుపులో భాగంగా చేపట్టిన జైల్ బరో కార్యక్రమంలో వందలాది మంది రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**లేబర్ కోడ్స్ తో కార్మికులకు అన్యాయం**

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని అన్నారు. ఈ కోడ్స్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికుల హక్కులను హరిస్తున్నాయని మండిపడ్డారు. వెంటనే కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీకి గండం**

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో వీబీజీ రామ్ జి బిల్లు తీసుకొచ్చారని ఆరోపించారు. గతంలో ఉపాధిలో కేంద్రం వాటా 90% ఉండగా, ఇప్పుడు 60%కు కుదించారని, రాష్ట్ర వాటా 10% నుండి 40%కు పెంచారని చెప్పారు. దీనివల్ల ఉపాధి కూలీలకు పని దొరకడం కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతులను ఇబ్బంది పెడుతున్నారు**

పంటలకు గిట్టుబాటు ధర లేదని, పైగా ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. ఎరువుల కోసం ఆన్లైన్ యాప్ ను తీసుకొచ్చి రైతులను తిప్పలు పెడుతున్నారని విమర్శించారు.

పాల్గొన్న నాయకులు: ఈ ఆందోళనలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కృష్ణబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ కంబాలపల్లి కొండయ్య, గిరిజన సంఘం మండల కార్యదర్శి జెజ్జరి దామోదర్, అంగన్వాడీ నాయకులు ఎట్టి సరిత, పూనెం శ్రీదేవి, గ్రామ నాయకులు నోగ్గం బాబు, పొదిలా సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాంబాబు, శరబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
మంగళవారం 11, ఆగస్టు, 2026

# పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి పాలన సాగిస్తే ప్రజ స్వామ్యం సహించదు

**దేశంలో అవినీతి నల్లధనాన్ని వెలికి తీయాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి**
**దండి సురేష్**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**
**పలు గ్రామాల్లో కొనసాగిన సిపిఐ జన చైతన్య యాత్ర**
**రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**




**కామేపల్లి,ఆగస్ట్ 10 (భద్రాద్రి న్యూస్):-** దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి పాలను కొనసాగిస్తే ప్రజలు సహించరని తిరుగుబాటు చేస్తారని సిపిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం మండలంలోని ఊట్కూర్, కామేపల్లి,తాళ్ల గూడెం,కొత్త లింగాల, పండితాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ యాత్ర సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో కొత్త లింగాలలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మోసపూరిత అబద్ధాలతో అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తి కావస్తుందని కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధనికుల వద్ద ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీసి మహిళల ఖాతాల్లో వేస్తామని ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు గా మిగిలాయని ఆరోపించారు. దేశంలో దొడ్డిదారిన తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు అమలు చేయడానికి కేంద్ర పాలకులు ప్రయత్నిస్తే రైతులు అన్ని పార్టీలు అడ్డుకున్నాయని తెలిపారు. ఇప్పటికే దేశ సంపదను అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టానికి విశ్వ ప్రయత్నం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని ఆరోపించారు. దీంతో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అంగన్వాడి టీచర్లకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్ర ప్రభుత్వం తమ ఆధీనంలో తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగావ అవకాశం కల్పించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారికి సమాన పనికి సమాన వేతనం అందించి ఆదుకోవాలని.సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కు అంగన్వాడీ టీచర్లు సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించడం జరిగింది . ఈ విషయంపై అసెంబ్లీలో కొత్తగూడెం నియోజవర్గం ఎమ్మెల్యే కోనేని సాంబశివరావు చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు కనీస వేతనము 45 వేల రూపాయలు అంగన్వాడి టీచర్లకు ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలన తీరుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగితే వారికి పట్టిన గతే ఈ పాలకులకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు,జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, ఏపూరి లతాదేవి, జిల్లా నాయకులు పోటు కళావతి, సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, యంగల ఆనందరావు,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు సతకోటి సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీను. బండి శ్రీను, అంబడిపూడి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి సాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

**రామప్ప లక్నవరం కాలువల పనులను వేగవంతం చేయాలి ::**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**భద్రాద్రి న్యూస్ ములుగు**
సోమవారం ములుగు ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.





ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ఫీడర్ కాలువల ద్వారా నీటి సరఫరా, రామప్ప లక్నవరం కాలువల పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ములుగు--ఘన్‌పూర్ ప్రాంతానికి నీరు చేరేందుకు రామప్ప జలాశయంలో అవసరమైన నీటి మట్టం నిర్వహణ, ఫీడర్ ఛానల్ల ద్వారా నీటి ప్రవాహం జరిగే విధానం, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులు మంత్రికి వివరించారు. త్రాగునీరు సకాలంలో అందేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రామప్ప లక్నవరం కాలువల పనులు, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, కాలువల విస్తరణ, మరమ్మతు పనుల పురోగతిపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. ములుగు--ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న నీటిపారుదల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మోహన్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు ఈఈ నారాయణ, భూపాలపల్లి ఈఈ రాము, ప్రజా ప్రతినిధులు, సంబంధిత డీఈలు, జేఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేసినా స్పందనేది?

**కారేపల్లిలో మద్యం ధరలకు రెక్కలు.. సిండికేట్‌పై ఆరోపణలు**

**కారేపల్లి, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్- ):** కారేపల్లి మండలంలో మద్యం విక్రయాలపై సిండికేట్ ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణీత ధరలకు మద్యం విక్రయించాల్సి ఉండగా, ఒక్కో బాటిల్‌పై సుమారు రూ.15 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే మద్యం బెల్ట్ షాపులకు చేరిన తర్వాత వినియోగదారుల నుంచి ఒక్కో క్వార్టర్‌పై రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



**అబ్కారీ ఎస్సైకి ఫిర్యాదు.. అయినా చర్యలేవీ?**
కారేపల్లి మండలంలో మద్యం విక్రయాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అధిక ధరల వసూళ్లపై సింగరేణి మండల అబ్కారీ ఎస్సైకి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడం, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదు అందిన తర్వాత అధికారులు వాస్తవాలను పరిశీలించారా? తనిఖీలు నిర్వహించారా? అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు తేలితే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా సరఫరా?**
మండలంలోని పలు ప్రాంతాల్లో ఆటోల ద్వారా మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అనుమతులు లేని ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై నిఘా పెట్టాల్సిన అబ్కారీ అధికారులు, బెల్ట్ షాపులకు మద్యం ఎలా చేరుతోంది అనే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.
మద్యం సరఫరా నుంచి విక్రయాల వరకు ఒక వ్యవస్థీకృత విధానం కొనసాగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత ధరల కంటే అదనంగా వసూలు చేస్తుండటంతో మద్యం కొనుగోలు చేసే సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.15.. రూ.25 అదనపు వసూళ్లపై స్పష్టత ఏదీ?**
ఒక్కో బాటిల్‌పై రూ.15 వరకు, బెల్ట్ షాపుల్లో ఒక్కో క్వార్టర్‌పై రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే ఈ అదనపు మొత్తం ఎక్కడికి వెళ్తోంది? దీనివెనుక ఎవరి పాత్ర ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మద్యం ధరల్లో పారదర్శకతపై అబ్కారీ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు**
అధిక ధరల వసూళ్లపై ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆరోపణల్లో వాస్తవం లేదంటే అధికారులు అధికారికంగా స్పష్టం చేయాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
కారేపల్లి మండలంలో మద్యం ధరలపై వస్తున్న ఆరోపణలు, బెల్ట్ షాపులకు సరఫరా, అధిక ధరల వసూళ్లపై అబ్కారీ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# డీజీపీ టూర్.... పోలీస్ హుషార్

**భద్రాద్రి న్యూస్ ములుగు:** ములుగు జిల్లాలో డీజీపీ పర్యటన విశేషాలు. కర్రెగుట్టల్లో పోలీస్ బాస్ పర్యటన ఆ శాఖలో హుషారును నింపింది. కర్రెగుట్టలో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నట్లు ఈ సందర్భంగా డిజిపి వెల్లడించారు. తెలంగాణలో మావోయిస్టులు దాదాపు తుడిచిపెట్టుకుపోయారని తెలిపారు. కొద్దో గొప్ప మిగిలి ఉన్న మావో లు సైతం హింసను వీడి సాధారణ జీవితం గడపాలని సూచించారు. మావో అగ్రనేత గణపతి ఆయన సతీమణి లొంగిపోవాలని పిలుపునిచ్చారు. పునరావసవిధానంలో భాగంగా లొంగిపోయిన మావోలకు ఇప్పటివరకు 23 మందికి రెండు రూ.కోట్లు సాయం చేసినట్లు వెల్లడించారు. పామునూరు 39 సిఆర్పిఎఫ్ బెటాలియన్ దాటి చెలిమెల డోలి తడపల మీదుగా సుమారు 28 కిలోమీటర్లు నిర్మించిన రహదారిని పరిశీలించారు. పామునూరు లో నివాసముంటున్న గొత్తి కోయిలకు బియ్యం దుప్పట్లు అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. పునరావాస విధానంతో భారీగా మావోయిస్టు లొంగిపోయారని పేర్కొన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కర్రెగుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అటవీశాఖ సహకారంతో చట్ట పరిధిలో కృషి చేయనున్నట్లుతెలిపారు. 40 ఏళ్ల సుదీర్ఘమైన మావోయిస్టు జీవితాన్ని అనుభవించిన కాకర్ల సమత అలియాస్ మాధవి షకీలా దర్గా తెలంగాణ పోలీస్ ఎదుట లొంగిపోయారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టుల విషయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచన చేస్తుందని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా నిలదొక్కునేలా చేయూతనిస్తున్నామని పేర్కొన్నారు. మాజీ మావో ల ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వివరించారు. లొంగిపోయిన వారు గౌరవప్రదంగా జీవించేందుకు ఉపాధి.. శిక్షణ..రుణాలు.. అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

## మృత్యు మార్గంగా మారిన భద్రాచలం- వెంకటాపురం రహదారి

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులకు నిత్యనరకయాతనగా మారింది. ప్రతి రోజు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా,ముఖ్యంగా 40 నుంచి 50 టన్నుల బరువుతో ఇసుక లారీలు నిరంతరం సంచరించడం వల్ల రహదారి మరింత అధ్వాన్నంగా మారింది. రోడ్డంతా భారీ గుంతలు, దుమ్ము,నిండిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించాలంటే మృత్యువుతో పోరాడినట్లే ఉందని ప్రతిరోజూ చిన్నా పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. లిభద్రాచలం, వెంకటాపురం మధ్య ఉన్న గ్రామాల ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు సైతం వేగంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది రహదారి దుస్థితి కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్పందించి వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుకుంటున్నాము.

## టిపిసిసి లీగల్ కన్వీనర్ పడిసిరికి ఘన సన్మానం

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఫూజజ లీగల్ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ టి పి సి సి డి సి సి ఎస్సి సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ పడిసిరి శ్రీనివాస్ రావు ని వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పడిసిరి శ్రీనివాస్ రావుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

